ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)
సంవత్సర చందా 28 00 | 6 మాసముల చందా 7 00
6 మాసముల చందా 14 00 | వెల-చందా పోస్టుద్వారా 3 50
పెంపదాం ఆదివారమగాని ఏకాంతవసరమగాని కోరకగా 3 40
విడిప్రతి సాధారణపత్రికలో 0.07 న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

Regd No M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 46

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 17-5-1960 XXX THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

సుప్రసిద్ధ GVR మహాషాయ ఆయుర్వేద బాల్సు
భైషజ్యరత్నావళి లభించును
సర్వామహావ్యాధులకు
కేటలాగు సలహా ఉచితం
ఉత్తమ చికిత్స
జి.వి.రెడ్డి & కం. గోపాలపురం REGD. తూ.గో. జిల్లా

అధిష్ఠానవర్గంతో చర్చలకు ముఖ్యమంత్రి ప్రభృతుల ఢిల్లీ ప్రయాణం

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వ్యవహారం: ప్రమేయానికై శ్రీ పంత్‌కు సంజీవరెడ్డి అభ్యర్థన

తమకైతామే వెళ్లుతున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

'ఏ. సి.' బర్తరఫ్ ఆవశ్యకతపై కాంగ్రెస్ అధ్యక్షునికి శ్రీ సంజీవయ్య లేఖ?

హైదరాబాద్, మే 16: ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రదేశకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గములో ఏర్పడిన ప్రతిష్టంభనను గూర్చి దేశీయవ్యవహారాలమంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్‌తో మాట్లాడే నిమిత్తం యివాళ విమానంలో ఢిల్లీ వెళ్లారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిని మంత్రివర్గమునుండి తొలగించడానికిగాను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి అనుమతిని కోరుతూ ఒక లేఖ వ్రాసినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తోంది.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నుండి ముఖ్యమంత్రి వివిధ శాఖలను స్వాధీనము చేసుకొని శేషించిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ వ్యవహారాన్ని పరిష్కరించుటకు వీలుగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పంత్‌ను కోరివున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి శనివారం ఢిల్లీ వెడుతున్నట్లు ఆంధ్ర పత్రికకు ప్రతినిధికి చెప్పారు. కేంద్ర పార్లమెంటరీ బోర్డుగాని, కాంగ్రెసు అధిష్ఠానవర్గముగాని తమను ఆహ్వానించలేదని అన్నారు.

వీరు ఢిల్లీలో భిన్న కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులను కలుసుకుంటారు, కేంద్ర పార్లమెంటరీ బోర్డులో శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, శ్రీ టి. టి. కృష్ణమాచారి, మౌలానా అబుల్ కలాం ఆజాద్, శ్రీ అతుల్య ఘోష్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ కామరాజ నాడార్, శ్రీమతి ఇందిరా గాంధీ సభ్యులుగా వున్నారు.

ఈ ప్రతిష్టంభనకు దారితీసిన పరిస్థితులను అంతకు ముందే శ్రీ నూకల నరోత్తమరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఒకరిద్దరు సభ్యులతో ఢిల్లీలో వ్యక్తపరచినట్లు తెలుస్తోంది.

ఎన్నికల సంఘానికి బోగస్ ఓటర్ల గురించి ఫిర్యాదులు కొరివిపడ్డప్పుడు మంత్రివర్గంలో కలహాలు కొరివిపడ్డప్పుడు మంత్రివర్గానికి గానీ, పార్టీకి గానీ ఇష్టమైనవారి పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు అయినట్లు ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.

ఎన్నికల సంఘానికి బోగస్ ఓటర్ల గురించి ఫిర్యాదులు కొరివిపడ్డప్పుడు మంత్రివర్గంలో కలహాలు కొరివిపడ్డప్పుడు మంత్రివర్గానికి గానీ, పార్టీకి గానీ ఇష్టమైనవారి పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు అయినట్లు ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.

ఇలా తూర్పు జర్మనీ అధ్యక్షుడు అతిక్రమించడానికి పశ్చిమ జర్మనీ భూభాగాలను ధ్వంసచర్యలకు ఉపయోగించకుండా అగిన గర్వులను తీసుకోవాలని పశ్చిమరాజ్యాల సైన్యాధికారులను హెచ్చరించినట్లు సోవియట్ సైన్యాధిపతి కోరాడు. వార్సా ఒడంబడికి ప్రకారం ఇది అవసరమని వివరించాడు.

అమెరికా స్థావరాలు రష్యా పటుదల చూపగల సూచనలు

పారిస్, మే 15: విదేశాలలోని అమెరికా స్థావరాల పరిస్థితి గురించి రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ బహుశా కలత పైన విమర్శించిన అగ్రనాయకుల సమావేశం సందర్భంలో చేయబడ్డ పని పశ్చిమ రాజ్యాల పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా గూఢచారి విమానాన్ని పడగొట్టడం, ఆ తరువాత టర్కీ, పాకిస్థాన్, నార్వేలకు హెచ్చరికలు చేయడాన్ని బట్టి, ఈ విషయంలో సోవియట్ నిర్ణయాలు తీసుకోగల ధోరణిని శ్రీ క్రుశ్చేవ్ వ్యక్తం చేస్తున్నదనిపిస్తున్నారు.

సంస్కృతంలో మునిముల శ్రద్ధ

హైదరాబాద్, మే 16:— సంస్కృతము అభ్యసనములో ముస్లిములు ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని విన్న ఇక్కడ వెలువడిన భారతీయవిద్యాసమితివారి పత్రికా ప్రకటన ద్వారా నిజమే అవుతోంది. పరీక్షలలో ఉత్తీర్ణులైన 288 మందిలో మామూలుకి 70 మంది ముస్లిములు ఉన్నారు. విశేష మేమిటి ప్రవేశపరీక్షలో మహమ్మదీయ సంఖ్యాలకు ప్రథమస్థానం లభించిందట కూడా.

కేంద్ర సర్వకర్తలు డా॥ బూర్గుల రామకృష్ణరావు న్యాయశాస్త్రాధ్యయనంలో ఉత్తీర్ణులైనవారిని అభినందిస్తూ సంస్కృతము ఎడల శ్రద్ధాసక్తి చూపిస్తున్నందుకు ప్రత్యేకముగా ముస్లిములను అభినందించారట.

బెర్లిన్‌లో రైలు ప్రమాదం

12 మంది మృతి: 60 ముదికి గాయాలు

బెర్లిన్ (తూర్పు జర్మనీ), మే 16 ఆకి రాత్రి తీవ్రజర్మన్ ప్రేమన్ వెలువల రెండు రైళ్లు గుద్దుకొన్న ఫలితంగా 12 మంది మరణించారు. 60 మందికి గాయాలు అయ్యాయి.

తీవ్రజర్మన్ నుంచి హాలీకు బయల్దేరిన రైలు హాలీ స్టేషన్ నుంచి వస్తున్న ఎక్స్‌ప్రెస్‌తో ఢీకొనడం మూలంగా ఈ ప్రమాదం సంభవించిందనీ, ఆకస్మికంగా పట్టాలు తప్పి పోయాయనీ తూర్పు జర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

అంతరిక్ష నౌకచే 14 భూప్రదక్షిణాలు

యంత్రాలు మామూలుగా పనిచేస్తున్నాయట

మాస్కో, మే 16: సోవియెట్ యూనియన్ నిన్న భూకక్ష్యకు ప్రయోగించిన అంతరిక్ష నౌక (స్పుత్నిక్ - 4) నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు తన 14-వ పరిభ్రమణాన్ని ముగించివుంటుందని మాస్కో రేడియో ప్రకటించింది.

మాస్కోలోని పరిశోధక కేంద్రానికి అందిన సంకేతాలను బట్టి, ఈ నౌక తిరిగి వాతావరణంలో అంతా సవ్యంగా తిరుగుతున్నదనీ, అందులోని శాస్త్రీయ పరికరాలూ రేడియోలూ మామూలుగా పనిచేస్తున్నాయనీ తెలుస్తున్నది.

మాస్కోలోని పరిశోధక కేంద్రానికి అందిన సంకేతాలను బట్టి, ఈ నౌక తిరిగి వాతావరణంలో అంతా సవ్యంగా తిరుగుతున్నదనీ, అందులోని శాస్త్రీయ పరికరాలూ రేడియోలూ మామూలుగా పనిచేస్తున్నాయనీ తెలుస్తున్నది.

కృశ్చేవ్ తీవ్రధోరణి

పశ్చిమరాజ్య వర్గాల వ్యాఖ్య

పారిస్, మే 15. రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అగ్రనాయకుల సభకు ముందుగా ఫ్రెంచి, బ్రిటిష్ నాయకులను విడి విడిగా కలుసుకొని జరిపించిన అంతరంగిక సమావేశాలలో తీవ్రధోరణిని చూపించినట్లు పశ్చిమవర్గాలు వెల్లడించాయి.

అమెరికా తన భూభాగం మీదికి చూపిన గూఢచారి విమానాలను గురించి శ్రీ క్రుశ్చేవ్ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో ఢీకొనడం మూలంగా ఈ ప్రమాదం సంభవించిందనీ, అధికారులు ఒకరిద్దరు ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగాల్ తో మాట్లాడుతూ అన్నారట.

జర్మనీ, బెర్లిన్ సమస్యలపై మూడు పశ్చిమరాజ్యాలు ఒక నిర్ణయానికి వచ్చినట్లయితే అమెరికా అధికారప్రతినిధి శ్రీ క్లీవ్స్ గ్రీన్ తీవ్రమైన పరిణామాలు సంభవిస్తాయని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

ఈ ప్రయాణీకులకు కష్టనష్టం, విసుగు నిబంధనలన్నింటిని భారత ప్రభుత్వం సడలించింది. జూలైలో 2300 మైళ్ల ప్రయాణం చేసిన హజ్ యాత్రికులకు భారత రైల్వే కష్టములలో అన్ని సౌకర్యాలు చేసింది.

కరాచీ నగరములో ఈ స్పెషల్ రైలుకు స్వాగతం చెప్పడానికి గానూ భారత హైకమీషనర్ శ్రీ రాజేశ్వర దయాళ్ నేడు కరాచీకు వచ్చి చెక్కుచుండి యాత్రీకులతో ముచ్చటించారు. భారత దేశంనుండా తమ ప్రయాణం సుఖంగా జరిగింది. భారత అధికారులు కిక్కిరిసి లేకుండా అన్ని సౌకర్యాలు చేశారని యాత్రికులు పాకిస్థాన్ అధికారులతో తమ ప్రయాణం గురించి చెప్పారు.

పారిస్‌లో అధినాయక సభ శుభారంభం

బ్రిటిష్ ప్రధాని ఆశాభావం

పారిస్, మే 15: "అగ్రనాయకసభ శుభారంభం కావాలి. అది మేము చేయగలిగినదే ఈ సమావేశం చరితార్థమౌతుంది. ఒక్క సమావేశంతోనే సమస్యలు పరిష్కారం కావు. చర్చలు, రాజీలు సక్రమంగా కొనసాగేటట్టు మేమిద్దరు చేయవలసివుంది" అని ఇక్కడ బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అన్నారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, అగ్రనాయక సభలో పాల్గొనడానికి గాను నేటి ఉదయం ఇక్కడికి చేరారు. విదేశాంగశాఖలలో జరుపబోవు తొలి ప్రసంగాలలో కూటమిగల అగ్రరాజ్యాలకు ఎదుర్కొన్న సమస్యలకు సులభ మైనవని కొనియాడారు.

ఆశాభావంతోను లేదా ఉద్రేకంతోను నిజ్ఞతను కోల్పోయిన నిర్ణయాలకు రావడం, మానవ జాగరూకతను తుడిచిపెట్టగల పరిణామాలను, పెక్కు కిరాతకాలుగా మారవుడు భావించినప్పుడు ఒక నియమంలో సుటుమూయాంకోసల ప్రసంగాలను తెచ్చిపెట్టగలవని కూడా బ్రిటిష్ ప్రధాని ఈ సందర్భంలో హెచ్చరిస్తూ "ఆవరిస్థితులలో మేము మారవని జ్ఞాగానూ, సక్రమగానూ పూర్తి చేయవలసివస్తే తిదిని తెచ్చిపెడుతున్నవని" అన్నారు.

పశ్చిమనాయకుల చర్చలు

అగ్రనాయకసభ ప్రారంభం కాకముందు పశ్చిమరాజ్యాల నాయకులు నేడ్పుట తమలో తాము సమావేశములు జరుపుకున్నారు. తొలి సమావేశం గంటంబావుసేపు జరిగింది. రాత్రి 8 గంటల 25 నిముషాలకు వారి చర్చలు సమాప్తమైనాయి

మంగళవారం జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు, ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగాల్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడెనౌవర్ పాల్గొన్నారు. వీరి విదేశాంగ మంత్రులు వెలువరుసు శ్రీ హెర్టర్ (అమెరికా) శ్రీ మాసిస్ మాల్వెర్ (బ్రిటన్) శ్రీ లాయడ్ (బ్రిటన్) శ్రీ హెన్రిల్ (పశ్చిమ జర్మనీ) కూడా ఈ చర్చకు హాజరైనారు.

ఫ్రెంచి అధ్యక్షుని భవనంలో జరిగిన ఈ చర్చకు ముందుగా జర్మనీ ప్రధాని, తరువాత బ్రిటిష్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు పశ్చిమరాజ్యాల విడి విడి సమావేశాలు జరిపారు. ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగాల్ కొంతసేపు తన ప్రధాని శ్రీ డీబ్రాతో సమాలోచనలు జరిపారు.

మధ్యాహ్నం మరొకదఫా పశ్చిమ రాజ్యాల నాయకులమధ్య చర్చ జరిగింది. అయితే రెండవదఫా చర్చలలో పశ్చిమ జర్మనీ ప్రధాని, విదేశాంగమంత్రి మాత్రం ఈ చర్చలలో పాల్గొనలేదు. అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి నాయకులు, వారి విదేశాంగ మంత్రులు మాత్రమే హాజరైనారు.

పశ్చిమ రాజ్యాల నాయకులు కొనసాగించిన ఈ సమావేశములలో బెర్లిన్ నగరం భవిష్యత్తుతో పాటు జర్మనీ సమస్య ప్రధాన చర్చనీయాంశంగా వుండనివిధ్వంసీయవర్గాల ద్వారా తెలుస్తున్నది: కూటమిగల పశ్చిమరాజ్యాల విదేశాంగ మంత్రులు తమ కొనసాగింపు సమావేశములలో తీసుకోవలసిన నిర్ణయాలను ఖరారు చేయవలసివుంది.

మధ్యాహ్నం జరిగిన సమావేశములో తూర్పు జర్మనీ ప్రధాని, తరువాత బ్రిటిష్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు పశ్చిమరాజ్యాల విడి విడి సమావేశాలు జరిపారు. ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగాల్ కొంతసేపు తన ప్రధాని శ్రీ డీబ్రాతో సమాలోచనలు జరిపారు.

భారతీయ మహిళా ప్రతినిధివర్గం ఒకటి మాస్కోలో పర్యటించగా ఆ మహిళలకు మాస్కోలో ఆదరణ లభించింది; భారతీయ ప్రతినిధులు రష్యాదేశంలో తిరిగినప్పుడు అక్కడి కీవ్ జిల్లాలోని ఒక పాఠశాలను సందర్శించారు.

తూర్పు జర్మనీపై రహస్య విమానం

పశ్చిమరాజ్య సైన్యాధికారులకు రష్యా అధిక్షేపణ: పారిస్‌వర్గాల భావన

మాస్కో, మే 16: మే 5 వ తేదీన గుర్తులేని విమాన మొకటి తూర్పు జర్మనీ ఆకాశ హద్దులను అతిక్రమించి చొచ్చుకొని వచ్చిందని సోవియట్ రష్యా నేడు అధిక్షేపణ తెలియజేసినట్లు బెర్లిన్‌నుంచి వచ్చిన వార్తను సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించినది.

ఈ విమానం పశ్చిమ జర్మనీనుంచి వచ్చిందనీ, అక్కడున్న అమెరికా, ఫ్రెంచి, బ్రిటిష్ బలాల స్వాధీనాధికారులకు విరసన లేఖలను సోవియట్ సైన్యాధిపతి బ్రాడ్లీని కూడా దీనిలోవుంది

ఈ విమానం 61 000 అడుగులఎత్తున ఎగురుతూ వచ్చింది. హాంబర్గుకు తూర్పున 90 మైళ్లలో ఆకస్మికాద్దాన్ని అతిక్రమించి, తూర్పు జర్మనీలో 26 మైళ్లదాకు చొచ్చుకొని వచ్చింది దానిని వెంటనే కిందికి దిగమని సోవియట్ గస్తీదళాలు పదేపదే హెచ్చరించాయి కాని దానిని పాటించకుండా ఆ విమానం పశ్చిమ జర్మన్ దళాలలో పలికి తిప్పించుకుని పోయిందని కూడా ఈ సరిపడ లేఖలో వుంది.

ఇలా తూర్పుజర్మనీ అధ్యక్షుడు అతిక్రమించడానికి పశ్చిమజర్మనీ భూభాగాలను ధ్వంసచర్యలకు ఉపయోగించకుండా అగిన గర్వులను తీసుకోవాలని పశ్చిమరాజ్యాల సైన్యాధికారులను సోవియట్ సైన్యాధిపతి కోరాడు. వార్సా ఒడంబడికి ప్రకారం ఇది అవసరమని వివరించాడు.

కటక్‌కు శ్రీ సంజీవరెడ్డి ఆగమనం

కాంగ్రెసు ప్రముఖుల స్వాగతం

కటక్, మే 16. ఒరిస్సాలో మూడురోజులపాటు పర్యటించడానికి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం రైలులో కటక్‌కు చేరుకుని ఇక్కడ దిగినారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ సంజీవరెడ్డి ఒరిస్సాకు రావటం ఇదే మొదటిసారి.

రైల్వేస్టేషన్ వద్ద ఆయనకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బసంత్ పట్నాయక్, రాష్ట్రప్రభుత్వ మంత్రి శ్రీ నీలమణిరాయ్, రవాణామంత్రి శ్రీ బృందాబన్ నాయక్, ప్రభృతులు స్వాగతం చెప్పారు. కాంగ్రెసు నేతలు సంభ్రమాలు గౌరవాభిమానాలు సమర్పించారు.

శ్రీ సంజీవరెడ్డి సర్క్యూట్ హౌసుకు బయలుదేరి వెళ్లారు.

ఢాకానుంచి కరాచీకి హజ్ యాత్రికుల రైలు ప్రయాణం

భారత అధికారులు పూర్తి సౌకర్యాలు కలిగించినట్లు ప్రయాణీకుల ప్రకటన

కరాచీ, మే 15 తూర్పు పాకిస్థాన్ నుంచి 800 మంది హజ్ యాత్రికులతో 16 కోచ్‌లతో పున్న స్పెషల్ రైలు భారత భూభాగంలో 1500 మైళ్ల ప్రయాణంచేసి నేటి సాయంకాలం కరాచీకి చేరింది. ఇలా తన భూభాగం నుంచి ప్రయాణం చేయడానికి భారత ప్రభుత్వం అనుమతించింది. దేశవిభజన సమ్మతి తూర్పు పాకిస్థాన్‌నుంచివస్తున్న పాకిస్థాన్‌కు వలసగా జరిగిన తొలి రైలు ప్రయాణమిది.

టర్కీలో త్వరలో ఎన్నికలు

బిమోగ, మే 16. టర్కీలో త్వరలో జరగనున్న ఎన్నికలు జరుపుతామని ప్రధాన మంత్రి శ్రీ అడ్నాన్ మెండెరెస్ రాత్రి ఇక్కడ ప్రకటించారు.

మట్టిముక్క మనోనిబ్బరం: బోటుప్రమాదంలో ప్రాణభిక్ష

గుంటూరు, మే 15: తంగెడ గ్రామందగర సంభవించిన బోటు ప్రమాదంలో ఒక స్త్రీ మనోనిబ్బరంతో ముగ్గురు బిడ్డలను రక్షించి తన ప్రాణాలను ఎలా కాపాడుకున్నదీ ఇప్పుడు తెలియవచ్చింది.

గొట్టిముక్కల మట్టమ్మ అనే 25 ఏళ్ల స్త్రీ పదకొండు నెలల వసిపాపను చంకలో పెటుకొని బోటునుంచి దూకి మరో బోటు వచ్చేవరకు మునిగిపోతున్న బోటును పట్టుకొని వ్రేలాడుతూ వుండిపోయింది. మరో బోటు దగ్గరకు రాగానే చేతిలో పిల్లను పడవలోకి విసిరివేయటమేగాక తన ప్రాణాన్నితూడా లక్ష్యపెట్టకుండా నీళ్ళలో కొట్టుకుంటున్న మరో ఇద్దరు పిల్లలను కూడా ఆ పడవలోకి గిరాటువేసి తాను కూడా ఆ బోటులోకి దూకింది.

భాయీ సాబ్

విపరీతమైన ఉక్కపోత వస్తున్నదికదూ? వేసేం చేయగలం? ఆ కిటికీ తెరవడానికి వీల్లేదు. పక్కఇంట్లోకి అందమైన ఆడపిల్లలున్న సంసారం ఏదో అద్దెకు వచ్చిందని మా ఆవిడ దాన్ని బంద్ చేసింది!"

గంటల పంచాంగం

కార్యరినామ సం॥ వైశాఖ బ॥ సప్తమి
1960 మే 17 మంగళవారం
సం॥ సప్తమి రా. 7-17 శ్రవణ వ 12-29
వ్యం॥ సా 4-18 తు 6 49.
బ॥ అష్టమి మే 18 బుధవారం
బు॥ అష్టమి సా 5-27 ధనిష్ఠ వ. 11-20
వ॥ సా. 6-17 తు 7-50.

ఆంధ్రపత్రిక

ఒకటి తప్పని మొదటిరోజు
కడవరకు యత్రమును తన మనుషులను కగి గా
తొడంతి వలె పీయుటకు
కలాయుటకు పకపదర్శనములు తెల్లవ్
పహోరాకరము

కార్యరినామ సం॥ వైశాఖ బ॥ సప్తమి
మంగళవారం

పడవ ప్రమాదం

—(o)—

ఒకటి జరిగి మూడు సంవత్సరాలైందో లేదో ఆంధ్రప్రదేశ్ లో మరొక ఘోరమైన పడవ ప్రమాదం జరిగింది. మొదటి ప్రమాదం 1957 లో భద్రాచలందగ్గర గోదావరిలో సంభవించింది. అప్పుడు కూడా ఇట్లాగే కుటుంబాలకు కుటుంబాలు నాశనం అయినవి. తరిగి ఇప్పుడు ఈ ప్రమాదంజరిగిందంటే అధికారుల అశ్రద్ధ కారణంగా పోర్కొనవలసి వుంటుంది. ఎందుచేతనంటే ఇంతమంది జనం ఇట్లా పడవలలో ప్రయాణం చేయడం అన్నది రోజూ జరిగే పనికాదు. ఏ జాతరల సమయంలోనో, ఉత్సవాల సమయంలోనో మాత్రమే జరుగుతుంది. మామూలు సందర్భాలలో పడవల రాకపోకలకు సంబంధించిన నిబంధనలను గట్టిగా అమలు జరపవలసిన అవసరం లేకపోయినా, ఇటువంటి ప్రత్యేక సందర్భాలలో నైనా అధికారులు శ్రద్ధ చూపించవలసి వుంటుంది. కాని మూడు సంవత్సరాలనాడు ఏ అశ్రద్ధవల్ల గోదావరిలో ప్రమాదం జరిగిందో, అటువంటి అశ్రద్ధవల్లనే ఇప్పుడు పల్నాడు తాలూకా తంగెడ వద్ద కృష్ణానదిలో కూడా ఈ ప్రమాదం జరిగింది.

ఇటువంటి సందర్భాలలోనే గాక ఊరేగింపులు జరుగుతున్నప్పుడు, కోతలు సాగుతున్నప్పుడు కూడా కర్షకజనం పడవలలో అధికంగా ప్రయాణం సాగిస్తూ వుంటారు అటువంటి సందర్భాలలో కూడా జరిగిన ప్రమాదాలు కొన్ని వున్నవి. ఇట్లా ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు తగిన కట్టుబిట్టాలు చేయడంగాని, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంగాని జరుగుతున్నట్లు కన్పించడం లేదు. పైగావున్న నిబంధనలను కూడా సరిగా అమలుజరపడం కాని, నిబంధనలను అమలుపరచవలసిన ఉద్యోగులు తమ కర్తవ్యక్షేత్రాన్ని నిర్వర్తించడంగాని జరగడం లేదని తేలుతున్నది.

ఈ ఉదంతాన్ని స్వయంగా పరిశీలించివచ్చిన రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మంత్రివర్గానికి సమర్పించిన నివేదికను చూస్తే ఈ పరిస్థితులు ఎంత హృదయ విదారకంగా వున్నవో తేటతెల్లమవుతుంది. ప్రమాదం జరిగినవెంట పోలీసు బందోబస్తు కూడా సరిగాలేదు. ఇంతేగాక ఇటువంటి సందర్భాలలో జరగవలసిన ఇంత ఏర్పాటు అయినా జరిగినట్లు కనుపించదు. ఇందుకు ముఖ్యమైన కారణం కన్పిస్తున్నది. నదులలో పడవ ప్రయాణాలకు సంబంధించి తగు విధానం అంటూ ఏమీ లేదు. ఉన్నా, ఆ విధానం సరిగా అమలు జరగడంలేదు. అందువల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నవి కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని నిర్ణయించుకొని దానిని గట్టిగా అమలు జరపవలసివుంటుంది. అలాగాక, ప్రజాహిత సంస్థలయొక్క సహాయాన్ని కూడా పొందవలసి వుంటుంది. అట్లాగాక విధానం ఇప్పటిలాగావుంటే, పిక్కు నదులు గల మన రాష్ట్రంలో ఇటువంటి ప్రమాదాలను అరికట్టడం అసాధ్యమైపోతుంది.

ఇప్పుడు ఈ ప్రమాదంలో పాణాలు కోల్పోయినవారి కుటుంబాలపట్ల అంతా సానుభూతి చూపించవలసిన మాట వాస్తవం. ఇందులో చాలామంది ఆశ్రయ రహితులైపోయినారు. వారికి శాశ్వతమైన సహాయం జరిపించవలసి వుంటుంది. తాత్కాలికమైన సహాయం చేసినంతమాత్రంచేత ఫలితం ఏమీ వుండదు. మరీ నిరాశ్రయులైన వారి పోషణ శాశ్వతమైన ప్రభుత్వం విధిగా నిర్వహించవలసి వుంటుంది.

ఈ ప్రమాదంలో అత్యంతమైన ధైర్యాన్ని, సాహసాన్ని ప్రదర్శించి తన బిడ్డనేగాక, మరి కొంతమంది పసిపాపలను కూడా రక్షించిన శ్రీమతి గొట్టిముక్కల పట్టమ్మ ధైర్యసైర్యాలు ప్రసంశనీయమైనవి. ఆమె తన ప్రాణాలకు సైతం తెగించి ఈ పని చేయగలిగింది; ఈమె సాహసం అపూర్వమైంది.

ఈ ప్రమాదాన్ని గురించిన పరిశీలన ఇంకా ముగియలేదు. అసలు ఈ పడవలో ఎంతమంది ఆ రోజున ప్రయాణం చేసున్నారో తెలియలేదు. 138 అని ఒకరోజున, 100 మంది అని మరొకరోజున, 110 మంది అని మరొకరోజున వార్తలు వచ్చినవి. ఇప్పుడు ఆ సంఖ్యను తేల్చడం కూడా కష్టమే. పడిపోయిన టికెట్లు అమ్మేపద్ధతి అనేది ఒకటి వుంటే, ఇటువంటి తప్పిళ్లు రావు. పోతే ఇంతవరకు 87 మంది ప్రమాదంలో మరణించినట్లు తేలింది! ఇంకా ఎంతమంది చనిపోయినారో తెలియదు. ఇది మహా ఘోరమైన ప్రమాదాలలో ఒక్కటి. దుర్మరణం చెందిన వారి కుటుంబాలకు మరొకమారు మా గాఢ సానుభూతి తెలుపుతున్నాము.

హృదయ పరివర్తనం

అడవులలో చేరుకుని చుట్టుపట్టు గ్రామాలను హడలగొడుతూ చోరీలు, దోపిడీలు సాగిస్తున్న దొంగలముఠాలు ఉత్తర, మధ్యప్రదేశ్ ప్రాంతాలుకాన్నిట అధికారులకు తలనొప్పిగా పరిణమించినవి. ఈ గజదొంగలలో హృదయ పరివర్తనం కల్పించి, వారిని బేషరతుగా లొంగిపోయేటట్లు చేయాలని ఆ రాష్ట్రాలలో శ్రీ వినోబా భావే పాదయాత్ర ఆరంభించారు.

అయితే అనుకున్నంతగా గజదొంగలకు వినోబాజీ విజ్ఞప్తి చెవులుపడినట్లు లేదు. ఇంతేకాదా తరిగిన ఉత్తర ప్రదేశంలో ఏ కొందరో వారిని కలుసుకొని మాటలాడినట్లుతప్ప వారులొంగిపోయిన జాడలేనారాలేదు. మరి మధ్యప్రదేశ్ లో మటుకు ఈ యాత్ర యింతకంటె చరితార్థం కాగలదన్న వార్తలు వస్తున్నవి. ఇంతేకూ ఒకానొకనాటి భుజబలదర్ప ప్రదర్శనంచూసి ఎల్లాబడికినా అది సమాంజసమే అన్న భావంతో ఉన్నవారుగా ఈ గజదొంగలు కానవస్తున్నారు. ఒకప్పుడు చాలామంది పోలీసుగాళ్ళు, చిన్నచిన్న సామంతులూ, కొందరు తగుపాటి భూమిధనం వున్నవారూ కూడా ఇలాంటి భావంతో బయలుదేరి కాస్త కుదురుకొన్నవారే పూర్వం.

ఆ కాలం పోయింది. రాజ్యం వీరాభోజ్యమంటే ఆ దలి రాజ్యం ఆ వీర్యవంతత్వం కూడా పాతి అర్థాలను గోల్పోయి కొత్త తోడుగులు తోడుగొన్నవి కాకూడదు కొట్టినా కొంత గడ్డకు కాయడంతో ఆ పాపం పరిహారమవుతుందన్న పాత ధోరణి పోయినది ధనవంతులను దోచి, పేదలకు పంచిపెట్టి పెద్ద పేరు తెచ్చుకునే రోజులు కావివి. కాబట్టి ఈయుగంలో ఏ దొంగ అయినా, ఎంతెత్తు గుఱ్ఱమెక్కి ఎంతమందిని కూడగట్టుకొని ఎంత డబ్బున్నవారిని కొల్లగొట్టి, ఎందఱు పేదసాదలకు పెట్టినాడయినా దొంగదొంగే. అతను సంఘశత్రువు; సమాజ వ్యవస్థలో ఇముడని మిటకి. ఇలాంటప్పుడు వారి చెడో విధంగా మార్చడం, సమాజంలో వారికొక స్థానం కల్పించడం అవసరం

ఇందుకు కేవలం ప్రతీకార చర్యలతో, వాటితో పూనుకొని పని సాధించడం కష్టం. అంతకంటె మానవమైన చర్యతో వారిని మార్చడం తప్పక ఉత్తమం. కాని ఈమార్గ మంతా తేలిక అయినది కాదు. దెబ్బకు దెబ్బ సులభంకాని దెబ్బతిని అనలు పైవారిని దెబ్బతీయకుండా చేయడం కష్టతరం. అయినా వాంఛనీయం.

ఈ దుష్కర కార్యానికి సడుంకట్టిన వినోబాజీ ఆత్మబలమే మనమెఱుగుదుము తిద్వారానే వారు దొంగలలో మార్పు కొనిరాగలగాలి. అంతకంటె వారు చేయగలదీ లేదు. అందుకనే వారు ఆ చీకుటడవుల వేపు మఱలి తమశాంతిసందేశం వినిపిస్తున్నారు. దొరికిపోయిన వారిపై ప్రతీకార చర్యలకు దిగమన్న అధికార వార్తలూ వారి కందుతూనే ఉన్నవి.

ఈసందర్భంలో శ్రీ వినోబాజీ మహాప్రయత్నమే సఫలీకృతమైతే అంతకంటె అభినందనీయం మఱొకటి ఉండదు. వారు సదుదేశంగానే తిరిగి జనంలో పడి మామూలు మనుషులయితే, అందువల్ల సాధించిన మానవసేవ అనంతమని చెప్పవచ్చును.

ఎంత కష్టమయినా ఈ పని నెఱవేరగలదన్న ఆశాంకురం మటుకు చలించుటలేదు. ఆ ఆశ చేవదేరుగాక.

పంచాయితీ సమితి సభ్యులు ఎన్నికల్లో కచ్చిత పార్టీపాచ్చాలను మోసి, ప్రజాక్షేమాన్నేగే దృష్టిలో పెటుకొని పని చేయాలనీ, వ్యవసాయకూలీలు ఉద్యోగులు రైతులకు ఆధునిక వ్యవసాయపద్ధతులలో శిక్షణ గరిపాలనీ, వ్యవసాయమంత్రి శ్రీ సూరల రామచంద్రారెడ్డి ఇటీవల తిరుగుల పంచాయతీకి ప్రారంభోత్సవం జరుగుతూ హితవు చెప్పారు.

పశ్చిమ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ చిదంబరరెడ్డి అధ్యక్షత రహించారు. కానపల్లి వీరయ్య, సహకార సంఘాలు, మహిళా సంఘాలు ఏర్పాటు చేయబడిన వస్తువిదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. కానపల్లి సభ్యులు శ్రీ బుచ్చిపరెడ్డి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగించారు.

భూస్వామ్య సంస్కరణలపై సుప్రీంకోర్టు అభిప్రాయం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కు రాజాజీ ప్రభృతుల విజ్ఞప్తి

మద్రాసు, మే 15: రాజ్యాంగము 143 సూత్రము క్రింద మద్రాసు భూస్వామ్యసంస్కరణలు (కమతాల గరిష్ఠ పరిమితి) బిల్లుపై సుప్రీంకోర్టువారి అభిప్రాయం పొందవలసిందిగా శ్రీ సి. రాజగోపాలాచారి, మరికొందరు ప్రముఖులు కలిసి రాష్ట్రపతిని కోరారు.

ఇప్పటికే కానపాలు ఇతర రాష్ట్రాలలో కూడా జరుగుతున్నాయని ఏప్రిల్ 20 న లేదిన పత్రికలో ప్రచురించిన విజ్ఞప్తిలో తెలియజేశారు.

"ఈ బిల్లును కానక పభిలు ఆమోదించి కానపాలు కొనాగి దానాలు చేయులని అనేక మంది ఆలోచిస్తున్నారు. అన్ని కానపాలు కాక పూర్వము దానిని కోరులలో పనులు చేయుటకు తిరుగు కొడని వారికి ఎలాగో ఇవ్వబడింది. అయితే 148 సూత్రము క్రింద రాష్ట్రపతి ప్రజాహితాన్యాయికి సంబంధించిన కానపాలు పూర్తి ముందుగానే సుప్రీంకోర్టువారి అభిప్రాయం తెలుసుకొనుటకు వీలు అల్లా ఇరిగిన సందర్భాలు కూడా వున్నాయి."

ఈ విజ్ఞప్తిపై సంతకము చేసినవారిలో శ్రీయుతులు కె. కామరాజ్, ఎస్. నిజలింగప్ప, అచ్యుతమేనన్, టి. టి. కృష్ణమాచారి, వి. కె. కృష్ణమేనన్, వి. కె. కృష్ణమేనన్, యం. రత్నస్వామి, ఆర్. వి. కృష్ణయ్యర్, ఆర్. యం. శేషాచారి వున్నారు.

విజ్ఞప్తిలో ఇంకా ఇలా వుంది "మద్రాసు భూస్వామ్య సంస్కరణలు (కమతాల గరిష్ఠపరిమితి) బిల్లుకూర్చి ఈ విజ్ఞప్తిని సమర్పిస్తున్నాము. నిజానికి మేము నిమ్న తిమ్న బిల్లుకు సీరియస్ కూడా ఇంగ్లీషులో జరిపిస్తున్నాము. ఈ క్రింద ఉన్న పరిస్థితులలో కొందరికాలల రాజ్యాంగ సూత్రము 148 క్రింద ఈబిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయం తెప్పించ వలసిందిగా కోరుతున్నాము.

ఇల్లాంటి కానపాలు చెన్నపురిలోని వివిధ రాష్ట్రాలలో గాభోతున్నాయి. వ్యవసాయభూములపై గల జమీన్దారీ వ్యవస్థలను తొలగించేనిమిత్తము భూపరిమితి నిర్ణయించినప్పుడు ఈ బిల్లుల లక్ష్యమునూ వుంది. పరిమితికి మించివున్న భూమిని నుండుకునే అవకాశంకూడా ఈ బిల్లులో వుంది. ఈ బిల్లులన్నింటిలో రెండు అంశాలు సర్వసామాన్యమైనవున్నాయి వ్యవసాయభూములు యాజమాన్యములో వ్యక్తిత్వాలను తొలగించుటకు కలతంతిమాగా భూమిని స్వాధీనంచేసుకొనుటం, ఎంతవరకు "ప్రజాహితకార్యము" అనేది ఒకటి. ఒకవేళ అనేక పరిమితి నిర్ణయించడం రాజ్యాంగ సూత్రం 14 కు ఎంతవరకు అనుగుణముగా వుంటుందనేది రెండవది. బలంతముగా భూమిని స్వాధీనము చేసుకునే విషయం నిస్సందేహముగా రాజ్యాంగ సూత్రము 31 (2) క్రిందకి వస్తుంది. ప్రజాహిత కార్యాలకు తప్ప ఆ సూత్రము క్రింద భూమిని స్వాధీనము చేసుకొనుటకు వీలులేదు. ఈ కానపాలు ఆ ఆవసరం క్రిందకు ఎంతవరకు వస్తాయో దానాలో తేలవలసిన విషయం. సూత్రము 31 (2) క్రింద నిర్దుష్టమైన ప్రజాహిత కార్యమునకు తప్ప భూమిని స్వాధీనము చేసుకొనుటకు వీలులేదని న్యాయశాస్త్ర పండితుల అభిప్రాయ పడుతున్నారు. రాజకీయ, ఆర్థిక సిద్ధాంతాల అనులోనము భూమిని స్వాధీనము చేసుకొనుటకు వీలులేదని భావిస్తున్నారు. ప్రభుత్వ సిద్ధాంతమువుగాని, పార్టీ సిద్ధాంతమువుగాని 31 (2) క్రింద ప్రజాహిత కార్యము క్రింపకురాదనటూ సుప్రీం హైకోర్టు తీర్పునూడా వుంది.

ఇగిగా శేషం వ్యవసాయ భూములు కొనాయించి పరిమితి నిర్ణయించటం ఇతర ఆస్తులను నిలిపివేయటం విగణ చేసినట్లు అవుతుందా కాదా అనే విషయంకూడా పరిశీలించవలసి వుంది. ఈ దర్యలోకూడా అతి ప్రధానమైన రాజ్యాంగ సంబంధమైన చిక్కులు ఇమిడి వున్నాయి.

ఈ కిలుపై సంబంధించిన కానపాలు వేసుకూనికి అనేకమంది కాచుకొని వున్నారు. ఇందులో గమనార్హమైన విషయం ఏమీలేదు. కాని కానపాలు కాని దానిని కోర్టులలో సవాలుచేసే పరిస్థితి కొంతదని వారికి కలుగజేస్తుంటం జరిగింది. ఈ సమయం 148 సూత్రము క్రింద సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకొనుటకు రాష్ట్రపతికి వర్తించదు. కిలుపై సుప్రీంకోర్టు వారి అభిప్రాయం తెలుసుకున్న సందర్భాలు అనేకం వున్నాయి కూడా.

భూపరిమితి పరిమితి నిర్ణయం విషయంలో ప్రజాహితమని ఇంత పన్నిహితముగా వర్తించేకానపాలను సుప్రీంకోర్టు వుండదేగు. ఏ న్యాయయాచనలు వాదనలు వాదాలు లేకుండానే నిమిత్తము సూత్రము 148 క్రింద సుప్రీంకోర్టు అభిప్రాయం పొందిన నిండిగా కోరుతున్నాము" అని వుంది.

ఈ విజ్ఞప్తికి అనుబంధముగా పంపిన కాగితాలు ఈ సంబంధములో రాష్ట్రపతికి సమర్పించినట్లు తెలుస్తున్నది. అందులో మద్రాసు కిలులో చేయకుండా కోర్టులను సమీపించిన సమస్యలు రాజ్యాంగసూత్రము 81 (2)క ఎంతవరకు అనుగుణముగా వున్నవి కూడా వ్యవహరించాలి అని కూడా తెలియజేశారు.

ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు కె. కామరాజ్, ఎస్. నిజలింగప్ప, అచ్యుతమేనన్, టి. టి. కృష్ణమాచారి, వి. కె. కృష్ణమేనన్, వి. కె. రామస్వామి మొదలియార్, యం. రత్నస్వామి, ఆర్. వి. కృష్ణయ్యర్, ఆర్. యం. శేషాచారి వున్నారు.

"రిజర్వేషన్" విషయమై జూన్ 1 నుంచి ఆందోళన

పశ్చిమగోదావరిజిల్లా వెనుకబడిన తరగతుల నిర్ణయం

కాకినాడ, మే 15: విద్యాసంస్థలలో ప్రవేశానికి, ఉద్యోగాలకు వచ్చే దరఖాస్తులలో కులంపేరు నమోదుచేయు "కాలం"ను రద్దుచేయాలని ఇటీవల కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు జారీచేసిన కాపీదను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ జిల్లాలోని వెనుకబడిన తరగతులవారందరు జూన్ 1 వ తేదీనుంచి 12 వ తేదీవరకు ఆందోళన పాటించాలని పశ్చిమగోదావరిజిల్లా వెనుకబడిన తరగతుల సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం 13 వ తేదీన శ్రీ కానుపర్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ కొత్తులచెర్వు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"వెనుకబడిన తరగతుల వారి అవసరాలపై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలదృష్టిని ఆకర్షించేటట్లుగా ప్రజలు ఆందోళన చేయాలి. పలులపేర్లతో వ్యవహరించడం కులతత్వాలకు జారీతీయడమే అవి. అన్ని కులాలలోను పేదవాళ్లున్నారు కాబట్టి రిజర్వేషన్ ఉండరాదని వాదోపవాదాలు చేస్తున్నవి. 1949 సంలో వెనుకబడిన తరగతుల వారి జనాభా లెక్కలను తెలుసుకొనడానికి 'కాకాకాలేల్కర్' కమిటీ ఏర్పాటు చేయబడింది. 1956 సంలో ఈ సంఘం నివేదిక సమర్పించింది. కాని యింతవరకు ఆ నివేదికలోని సూచనలు అమలుకాలేదు. కేంద్రవిద్యాశాఖవారు రాష్ట్రప్రభుత్వం తయారుచేసిన వెనుకబడిన తరగతుల జాబితా సమర్పించే విద్యార్థి వేతనాలు ఇస్తున్నప్పుడు వేయాంకాలు వాడాలనే విధమైన జాబితా లేదనడం శోచనీయం. వారిజనులకు గిరిజనులకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. అలాగే ప్రమోషన్లు కూడా అవసరమైనచోట ఇవ్వవలసి వున్నవి. ఇవన్నీ ఇంకా అమలుకాలేదు. ఇవన్నీ అమలుజరపాలంటే ఆందోళన తప్పదు. ఈ ఆందోళన ఎలా వుండాలి అనేది ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము. జిల్లా పరిషత్తు. నెల్లూరు.

నెలూరుజిల్లా పరిషత్తు అధికారములోనున్న ప్రాంతములలోనూ పంచాయితి సమితులు అధికారములోనున్న ప్రాంతములలో పనిచేయుటకు యీ క్రింద ఉదహరించిన ఉద్యోగములకు 8-5-1960 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. తగిన అర్హతలుగలవారు పిలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో జిల్లాపరిషత్తు ఆఫీసు వద్ద జరిగే ఇంటర్వ్యూకు హాజరగుటకు యింటర్వ్యూకు, హాజరగుటకు తయారుగా యుండవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు, అవసరమైనచో యింగ్లీషు యింటిగ్రేషన్ కొంతకాలము. దరఖాస్తులు పూర్తి కలిగియుండిన తేదీ క్రింద వివరములతో యీ క్రింద తెలిపిన రీతిగా పంపవలెను.

(1) దరఖాస్తుదారుని పూర్తిపేరు (2) తండ్రి పేరు (3) ప్రస్తుతపు నివాసము (4) శాశ్వతమైన నివాసము (5) పుట్టిన తేదీ స్థలము (6) విద్యార్హతలు (7) గడిచిన అయిదేండ్లలో అభ్యర్థి ఒక విడదీంచి హామీగా పనిచేసిన ప్రదేశము, అడ్రసు (8) ఇంగ్లీషు విద్యార్థులు పనిచేయుచోట ఆ వివరములు

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ క్రింద పంపకము జాబితాకు అనుగుణముగా కనుక కిరాణమున "...ఉద్యోగమునకు దొమ్మ కొనుటకు దరఖాస్తులు" అని వ్రాయవలెను. యోగ్యతా పత్రములకు కాపీలు మాత్రమే అటేసు చేయించి పంపవలెను. అరి తిలు, పరీక్షలు, పరీక్షలు, పనిగాలు ప్రతి ఉద్యోగమునకు యోగ్యముగా వివరింపబడినవి.

నెలూరుజిల్లా పరిషత్తు ఇండుకు ప్రతి దరఖాస్తుదారుడు రు 5/- (అయిదు రూపాయలు) రుసుము ప్రభుత్వ ఖజానాలోనాని, పోస్టుఆఫీసులోనాని చెల్లించి, పొందిన చలానా దరఖాస్తుతో జతపరచి పంపవలెను. ఈ రుసుము కొల్లింపు మినహాయింపుద్వారానాని, తపాలా బిళ్ళలద్వారానాని కొట్టివేయడంద్వారానాని పని యేమీ లేనిదిగా గాని చేయరాదు. ఎట్టి కారణములచేతను పై రుసుము వాపసు యివ్వబడదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు కేవలం కొల్లింపు బద్ద రుసుము లేదు.

షెడ్యూలు కులములు, షెడ్యూల్డు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు, యింగుకు సంబంధించిన పరీక్షలోనూ తక్కువ తెలివితేటలు కలవనుండి పొందు తమ దరఖాస్తులతోపాటు కాపులు పంపవలెను.

జిల్లా పరిషత్తు ప్రారంభించిన తరాత్రి అనగా 1 12-59 నుండి శాశ్వతముగా క్రింద ఉద్యోగములకు నియమింపబడినవారు డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీకి, కాము ప్రస్తుతం పనిచేయుచున్న ఆఫీసు అధికారి ద్వారా సెలెక్షన్ నిమిత్తం దరఖాస్తు చేయవలెను.

ఇదివరకే ప్రభుత్వ కచ్చేరీలలోనాని లేక స్థానిక సంస్థలలోనాని పనిచేయుచు అభ్యర్థులు తమ దరఖాస్తులను తాము పనిచేయు ఆఫీసుద్వారా పంపవలెను.

క్రమ నెం.	పని పేరు	జీతము స్కేలు	వయోపరిమితి 1-4-60 కి	విద్యార్హతలు	ఖాళీల ఇతర సంఖ్య వివరములు
1	లోయర్ డివిజన్ క్లర్కులు	50-5-92-8-120	18 సం॥ పైబడి 25 సం॥లోపల	యూనివర్శిటీలోగాని లేక ఎస్ సి ఎల్ సి ప్యాసు, లేక దాని సమానమైంది	20
2.	టైపిస్టులు	,,	,,	,, మరియు టైపురైటింగు లోయర్ గ్రేడు గాని, హయ్యర్ గ్రేడు గాని ప్యాసు అయి ఉండవలెను హయ్యర్ గ్రేడు వారికి ప్రాధాన్యత ఇవ్వబడును	2
3	క్లరికల్ అసిస్టెంట్లు	80 1 45	18 సంలకు 5 సంలకు మ్యా	111 ఫారము ప్యాసు	4
4.	ఎల్ టి అసిస్టెంట్లు (లెక్కలు)	90 4 110-5-155-7½ 200	18 సం॥ కు 30 సంలకు మ్యా	బి. ఎ. (లెక్కలు, మెయిన్, మరియు లెక్కలు సబ్సిడరీ) బి ఇడి,	8 ఒక అసిస్టెంటుతో పాటు
5	ఎల్ టి అసిస్టెంట్లు (సైన్సు)	,,	,,	బి. ఎస్సీ బి ఇడి, లేక బి ఎ (సైన్సు సబ్జక్టు మెయిన్ మరియు లెక్కలు సబ్సిడరీ) బి ఇడి	5
6.	ఎల్ టి అసిస్టెంట్లు (సోషల్ స్టడీస్)	90-4 110 5 155-7½ 200	18 సంలకు 30 సంలకు మ్యా	బి ఎ (సోషల్ స్టడీస్) బి ఇడి	10
7	కాంపోజిటర్ గ్రేడు అసిస్టెంటు	45 2 85-8 100-4 120	,,	కాంపోజిటర్ గ్రేడు టి పి కేటగిరీ.	20
8.	తెలుగు పండితులు గ్రేడు 1	90 4 110-5-155-7½ 200	,,	తెలుగులో ఓరియంటల్ టైటిల్ ఎస్ ఎస్ ఎల్ సి పండిట్ ట్రెయినింగు లేక కాంపోజిటర్ గ్రేడు ట్రెయినింగు	4
9	,, గ్రేడు 2	45 2 55 8 100-4 120	,,	తెలుగులో ఓరియంటల్ టైటిల్ కాంపోజిటర్ గ్రేడు ట్రెయినింగు లేక III ఫారం ప్యాసు.	40
10.	సంస్కృత పండితులు గ్రేడు 2	,,	,,	సంస్కృతములో ఓరియంటల్ టైటిల్	2
11	,, గ్రేడు 1	90 4 110-5 150-7½ 200	,,	సంస్కృతంలో ఓరియంటల్ టైటిల్, ఎస్ ఎస్ ఎల్ సి పండిట్ ట్రెయినింగు లేక కాంపోజిటర్ గ్రేడు ట్రెయినింగు	2
12	ఉర్దూ మున్షీలు గ్రేడు 1	,,	,,	ఉర్దూలో ఓరియంటల్ టైటిల్	2
13	ఉర్దూ మున్షీలు గ్రేడు 2	45-2-55 8 110-4-140	,,	ఉర్దూలో ఓరియంటల్ టైటిల్	1
14	హిందీపండితులు గ్రేడు 2	,,	,,	విశారద పరీక్ష, ప్రచారక్ లేక మరియు హిందీలో ట్రాయింగు టి టి కి	8
15.	డ్రాయింగు మాష్టరీ	,,	,,		2
16	క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్లు	50-3 92-4 100	,,	హస్తకళలు మరియు డ్రాయింగు ట్రెయినింగు పట్టభద్రులు	6
17	ఫీజికల్ ట్రెయినింగు ఇన్స్ట్రక్టర్లు (లోయర్)	45 2 55 8-100-4-120	,,	ఫీజికల్ ఎడ్యుకేషన్ లో లోయర్ గ్రేడు	6
18	,, (హయ్యర్)	,,	,,	ఫీజికల్ ఎడ్యుకేషన్ లో హయ్యర్ గ్రేడు	
19	క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్లు (హయ్యర్ సెకండరీ స్కూలు)	180 10 280	,,	బి ఇ (ఎలెక్ట్రికల్ లేక మెకానికల్)	2
20	ఇంజనీరింగు ఇన్స్ట్రక్టర్లు	75 8 105 4-125-5 150	,,	ఎల్ ఎం ఇ లేక ఎల్ ఇ ఇ ఇంజనీరింగు వర్క్సు మరియు కనీసం అనుభవము మరియు సర్టిఫికేటు పొందిన టెక్నికల్ స్కూలులలో 8 సంల అనుభవము గలిగియుండవలెను	1
21	అసిస్టెంటు ఇంజనీరింగు ఇన్స్ట్రక్టర్లు	75 8 105 4-125-5-150	,,	ఎల్ ఎమ్ ఇ, లేక ఎల్ ఇ ఇ ఇంజనీరింగు వర్క్సు మరియు కనీసం అనుభవము మరియు సర్టిఫికేటు పొందిన టెక్నికల్ స్కూలులలో 8 సంల అనుభవము కనీసము 1 సం॥ అనుభవము ఉండవలయును	1
22	జూనియర్ మెకానిక్	41 2 55	,,	బి సెంగిగా లేక మెకానిక్ వర్క్సుగా మంచి అనుభవము కలిగియుండవలెను	1
23	కమర్షియల్ ఇన్స్ట్రక్టర్లు	50-3 92-4 100	18 మరియు 80 సంలకు మధ్యగల వయస్సు	కమర్షియల్ సబ్జక్టులలో హయ్యర్ గ్రేడు టి టి కలిగియుండవలెను	1
24	ఎలిమెంటరీ స్కూలు టీచర్లు కాంపోజిటరీ మరియు జూనియర్ టేక్ టీచర్లు	45 2 55 8 100-4 120	,,	కాంపోజిటరీ గ్రేడు లేక సీనియర్ టేక్ టి టి	75
25.	ఎలిమెంటరీ మరియు జూనియర్ టేక్ టీచర్లు	80 1 42 2 60	,,	ఎలిమెంటరీ లేక జూనియర్ టేక్ గ్రేడు టి టి	200
26	,, ఉర్దూ	,,	,,	,, ఉర్దూలో	10
27	ప్రిపరేటరీ ఇన్స్ట్రక్టర్లు (a) సివింగు	80 1 45 (పాత స్కేలు) జూనియర్లు ఆలోచనలోనున్నవి	,,	లోయర్ గ్రేడ్ సివింగు టి టి	20
	(b) కాపలా - సీవింగు	,,	,,	లోయర్ గ్రేడ్ మాట్ - సివింగు టి టి	1
28	మెడికల్ అధికారులు ఆలోపతి	190-7½-210 10-290-10-350	18 సం॥ నుండి 27 సంలోపల	ఎం బి బి ఎస్, ఎం డి ఎస్, ఎం ఎస్	8
	ఆయుర్వేద	150-7½ 10 10 250	,,	ఎం కాపు రిజిస్ట్రేషను గల ఎల్ ఐ ఎమ్ ఎస్	7
29	యూనాని మెడికల్ ప్రాక్టీషనర్లు, ఆయుర్వేదిక్ & యునాని	రూ 90/- ఫిక్సెడ్	వయోపరిమితి లేదు	ఎం కాపు ఇన్ సర్వీసులో ట్రెయినింగు లేక ఎస్ ఎస్ ఎల్ సి, లేక ఎల్ ఎం ఎస్.	57
30.	కంపౌండర్లు				
	అలోపతి	50-8 92-4-100	18 నుండి 25 సంలోపల	అలోపతిక్ కంపౌండింగ్ లో డిప్లొమా	2
	ఆయుర్వేదిక్	41-2-65	18 నుండి 80 సంలోపల	ఆయుర్వేదిక్ కంపౌండింగ్ లో డిప్లొమా	4
31.	పోస్టుమార్టమ్ అసిస్టెంట్లు రెగులరీ	41-2-61-8-85	,,	పశువుల & మిడి సైన్సు కాలేజీలో రెజిస్ట్రేషను గలిగి మిడి వైద్య డిప్లొమా	3
	కాంట్రాక్టు	రూ. 80/- ఫిక్సెడ్	వయోపరిమితి లేదు	,,	6
32	మేల్ నర్సింగ్ ఆర్డర్లీస్	26-1 40	18 నుండి 25 సం॥ లోపు	హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో ట్రెయినింగు	4
33	ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీస్	,,	,,	,,	4

ఆచార్య వినోబాభావే శిబిరం సమీపంలోనే బందిపోటు

మధ్యప్రదేశ్ గజదొంగల చర్య: పోలీసులకు వినోబాజీ అభ్యర్థన

అంబా, మే 15: గజదొంగల నివాస ప్రాంతంలో శాంతి యాత్ర సాగిస్తున్న ఆచార్య వినోబాభావే నేడు ముకాంచేసి వున్నచోటికి నాలుగుమైళ్ళ దూరంలోవున్న గ్రామంలో నేటి తెల్లవారుజామున దోపిడి జరిగింది.

మధ్యప్రదేశ్‌లోని మొరీనా, భిండి జిల్లాలలో ప్రసిద్ధి చెందిన గజదొంగల ముఠాలు మకాం వున్నాయి అందులో ఒకటి పన్నాముఠా అది ఈ దోపిడీ చేసింది. ఈ ముఠా దోపిడీ పృథ్వీపుని ఇంటిమీద దాడిచేసి పెద్దయార్యహాయలు దొంగిలించినట్టు వార్తలు వచ్చాయి

ఆచార్య భావే ప్రస్తుతం మొరీనా జిల్లాలో పదయాత్ర చేస్తున్నారు.

ఆచార్య భావే పడిపగ రాజ్యములు చేస్తున్నప్పటికీ ఒక్క గజదొంగలు ఇంతవరకు అయనకు కిరణజోక్యం లేదు. అయితే గజదొంగల ప్రతినిధులు దాదాపు డజనుమంది ఇంతవరకు వినోబాజీని కలుసుకున్నారని ఇంకా కొంతమంది కలుసుకోవచ్చునని వినోబాజీ అనుచరుల ప్రతినిధి ఒకరు చెప్పారు. వినోబాజీ శిబిరంచుట్టూ పోలీసుకాపలా వున్నందువల్ల గజదొంగలు వెరుగుగా అయనను కలుసుకోవలేక పోతున్నారని వారి ప్రతినిధులు వినోబాజీకి చెప్పారట. అయితే వినోబాజీని కలుసుకోవాలనే వారు ధృఢ గజదొంగలకు పుంజీ పోలీసులు వున్నా జంకకుండా రాబాని పనూ ధారం చెప్పారట. పోలీసులను, మరికొందరిని మాచి జంగిరిలో కాపాడుకోవడం రిన్న పొగ్యం ఎదుర్కొన్నారట. అయినా ఇంతవరకు ఒక్క గజదొంగ కూడా వినోబాను కలుసుకోలేదు.

నిన్నటి ప్రార్థన సమావేశంలో వినోబాజీ ప్రసంగిస్తూ తన శిబిరం మాట్టూవున్న పోలీసుల ఎక్కడి వారక్కడ అలాగే వుండాలని, అటూ ఇటూ తిరగరాదని, అహింసాత్మకమైన పద్ధతిలో పనిచేసినవారు కొందరని తమను కలుసుకోవడం దలంచనందు నిస్సంకోచంగా ముందుకురావడానికి వీలుకలుగుతుందని చెప్పారు. మొరీనా జిల్లాలో గజదొంగల చర్యలను నివారించడానికి నియమితులైన పోలీసులు ఇతర అధికారులు పెక్కుమంది ఈ ప్రదేశాలలో పాల్గొన్నారు. ఎ గజదొంగ అయినా తనను కిరణజోక్యిచ్చినప్పుడు, అతనిని చిరాకు పోలీసులు అప్పగింత పెట్టకుండా కిరణజోక్యిచ్చేవారికి విధిస్తామని అంటం ఇంకలిగించడానికి వారు కిరణజోక్యిచ్చినవారికి చట్టరీత్యా న్యాయం కలిగించాలని, న్యాయ సాధాలలో తమ నిర్ణయం నెయించాలని కూడా పోలీసులకు సూచించారు. కిరణజోక్యిచ్చినవారిని శిక్షించరాదని హామీ కాకున్నా దూ ఇవ్వలేదని, శిక్షించడం, శిక్షించకపోవడం సేడి కోర్టులకు న్యాయి అనికూడా అన్నారు.

ఆచార్య వినోబాభావే తన ప్రేమ సందేశాన్ని గజదొంగల నివాస ప్రాంతంలో విస్తరించడానికి పాదయాత్రి చేసున్నారు కనుక, దీనిని పద్ధతిగా ఉపయోగించుకోవలసిన బాధ్యత ఇతరులమీద పడినదని అనుచర శిబిరవాసుల ప్రతినిధి ఒకరు చెప్పారు. చంబల్ లోయలోని పది పదహారు మైళ్ళ విస్తీర్ణంలో గజదొంగలు హల్చుగానుండి. ఇక్కడివున్న గ్రామాలలో వినోబా శాంతిసందేశాన్ని వినిపించడానికి శాంతిసేవకు సమీపించి, ప్రతిఖాలలోగాని గ్రామాలలోగాని శాంతిసేవ కంటేగాను సంపాదించాలని సంకల్పం వినోబాజీకి కలదనికూడా వివరించారు.

మే 22 వ తేదీకి వినోబాజీ బిండ్ చేరుకుంటారు. అక్కడ ఆరేడేళ్ల యువ. పి మధ్యప్రదేశ్ ప్రభుత్వము కార్యక్రమాలు పరామర్శించుకుంటుంది. ఈ విధమైన సమావేశ ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు పంపించారు. ఎప్పటికీ శాంతిసేవ నిర్మాణ పనుల్లో పాల్గొనాలని ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు నిర్ణయం చేస్తారట. బహుశా మే 2 వ తేదీన మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టాభిరామారావు ఇక్కడకు వచ్చి వినోబాజీని కలుసుకోవచ్చునట కూడా.

టర్కీలో ప్రధాని సభలో అల్లరి

పలువురికి గాయాలు: 18 మంది అరెస్టు

బిమారీ (న్యూఢిల్లీ) టర్కీ, మే 16: టర్కీ ప్రధాని శ్రీ అద్నాన్ మెండెరెస్ నిన్న ఇక్కడికి వచ్చిన సందర్భంలో ప్రభుత్వ, ప్రతిపక్షాల అనుయాయులు ఘర్షణపడినప్పుడు అల్లకల్లోలం కాగా 18 మంది అరెస్టయినారు.

గతరాత్రి పొద్దుగుంకేసమయంలో అంకారా, ఇస్తాంబుల్ లాంటి పెద్ద విద్యార్థులు, తదితరులు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరపటాన్ని పురస్కరించుకొని ప్రధాని తన పర్యటనను తలపెట్టారు శ్రీ మెండెరెస్ ప్రసంగించే సమయంలో, ప్రతిపక్ష రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ అనుయాయులు, ప్రభుత్వపక్ష మైన డెమోక్రాటిక్ పార్టీ వారితో తలపడటంతో అల్లరి చెలరేగింది. రిపబ్లికన్ పార్టీ వారు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరపటానికి సమాయత్తమైనారు.

అత్యకూరులో కంబళి నేత శిక్షణ కేంద్రం

వ్యవసాయమంత్రిచే ప్రారంభోత్సవం

అనంతపురం, మే 14: ఇక్కడకు 15 మైళ్ళ దూరంలోని ఆత్మకూరు గ్రామంలో కంబళి నేత శిక్షణా కేంద్రానికి వ్యవసాయశాఖామంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం జరుపుతూ, రాష్ట్రంలో అగ్రదిగా పనిచేస్తున్న చేనేతకళలు, పట్టీ పరిశ్రమలు పునరుద్ధరించబడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అమలుచేసి ఎక్కువ ఫలభాయం తీయాలనుకూడా రైతులకు పిలుపునిచ్చారు.

పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వెంకటేశ్వరరావు శిక్షణా కేంద్రంలో

కాంబేవద్ద కొత్తనూనెగని

అన్నిటికంటే పెద్దదిలభ్యం

న్యూఢిల్లీ, మే 15: కాంబే పట్టణానికి దక్షిణంగా 100 మైళ్ళ దూరంలో అంకలేశ్వర్‌లో ప్రయోగంగా త్రవ్వుతున్న నూనెగనిలో నేడు నూనె లభించింది. ఇంతవరకు ప్రభుత్వ పరంగా లభించిన నూనెగనులలో ఇది ఉత్తమమైనదని తేలుతున్నది: పెద్దగా నూనె ఉత్పత్తి అవకాశాలున్నవి. దానిని బోరింగ్ నిపుణుల సహాయంతో భారత నూనెగనుల సంస్థవారు కనుగొన్నారు.

ఇక్కడి నూనె లభించిన పర్తూనూనిని, ప్రస్తుతం లభ్యమౌతున్న కేంద్రమంత్రి శ్రీ మొరార్జీదేశాయి టెలిఫోన్ ద్వారా తెలియజేశారు కాంబే ప్రాంతంలో ఇంతవరకు కనుగొన్న గనులన్నింటిలోకి ఇప్పుడు కనుగొన్నది శ్రేష్ఠమైనదనీ, ఇదే అత్యుత్తమైనదనీ అని చెబుతున్నారు.

మంత్రి శ్రీ మొరార్జీ దేసాయి లోక్సభలో ప్రతిపక్ష నాయకులతో మాట్లాడుతూ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పత్రికా సమావేశంలో కనుగొన్న నూనెగనులలో ఇది నూనెనని చెప్పారు. ఇంతకు పూర్వం క్యాలాముఖి లోను కాంబేలోను కనుగొన్నారు. దీనికి అవసరమైన నూనె లభిస్తున్నందుకు పార్లమెంటు సభ్యులు ఆయన కేవు అంకలేశ్వర్‌కు బయలుదేరి వెళుతున్నారు.

రు 20 నూనెపై 12 నుండికి పైయిఖండు ఇచ్చి 8 నుండికి పైయిఖండు ఇవ్వడంద్వారా ఆధునిక పద్ధతులలో కంబళి నేత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.

అంతకుముందు మూడేళ్ల సమితి తరఫున కార్యదర్శులు, సమితి అధ్యక్షులు అయిన శ్రీ అంథోనీరెడ్డి, ఆత్మకూరు పంచాయతీఅధ్యక్షుడు అధ్యక్షులు చిలకూరు రెడ్డి, రెడ్డుల తరఫున శ్రీ వెంకటస్వామి మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ అంథోనీరెడ్డి వందనసమర్పణ చేశారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చిదంబరరెడ్డిగారు వందనం చేశారు.

మంత్రి అంతకు ముందు కల్యాణదుర్గంలో భూపారదర్శన పథకంక్రింద ఉన్న భూములను, రాయదుర్గంలో నిర్మాణంలోఉన్న మార్కెటుయార్డును దర్శించారు. ఆనాతిప్రాంత జిల్లాలో ఇప్పటికి 8000 ఎకరాల భూపారదర్శన పథకం క్రింద పంచిందనీ, తొమ్మిదిమాసాలలో 8000 ఎకరాలకు చేరుతుందనీ శ్రీ ఆంథోనిరెడ్డి వివరించారు.

మంత్రికర్మార్కర్‌కు కరాచీలో ఆశ్రయం నిరాకరణ

ఇంజన్ చెడిపోతూగాదిగిన విమాన ప్రయాణికుల దుస్థితి

కరాచి, మే 16: భారతదేశానికి చెందిన పెద్ద ప్రయాణికుల విమానం ఇంజను చెడిపోవడంవల్ల తిప్పనిసరిగా గత రాత్రి ఇక్కడ దిగవలసి వచ్చింది. అయితే పాకిస్తాన్ కరాచీపోలీసు కంట్రోలుచేసే అధికారులు మాత్రం ఈ విమానంలోని ప్రయాణీకులు ఒక్కరైన భారత ఆరోగ్య శాఖామంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి విమానాశ్రయం నుంచి కదలడానికి అనుమతించలేదు.

మరొక భారత ప్రయాణీకుల విమానం న్యూఢిల్లీ నుండి వచ్చినప్పుడు శ్రీ కర్మార్కర్ ఒకరాత్రి, ఒకపగలు కరాచీ విమానాశ్రయంలో నిరవధికంగా నిర్బంధించబడినట్టు వార్తలు వచ్చాయి. ఈ ప్రయాణం చేస్తున్న మరొక కాంగ్రెస్ పార్టీ ఎం పి శ్రీ పీరూ బీరూట్ నుంచి న్యూఢిల్లీకి పయనమవుతూ ప్రయాణం చేస్తూవుండగా, ఒకరోజు కాబోయేవుండంతో బొంబాయికంటే దగ్గరగావున్న కరాచీ విమానాశ్రయంలో అత్యవసరంగా దించివేయడానికి పైలట్ నిర్ణయించాడు. విమానం తూటాలుతగిలి కరాచీ విమానాశ్రయంలో దిగింది.

దీనిలో ప్రయాణంచేస్తున్న మంత్రి శ్రీ కర్మార్కర్ కు కరాచీ నగరం లోకి తీసుకొనివెళ్ళ అనుమతి భారత హైకమీషనర్ శ్రీ గణేశ్వరదయాళ్ ఇంటిలో బసచేయించడానికి భారత విమాన సంస్థవారు కోరినప్పటికీ పాకిస్తాన్ అధికారులు నిరాకరించడంతో, ఈ సంస్థ ఖాదీ కార్మికులు మాత్రం విదేశాలకు కొనుగోలు అనుమతి పొందడానికి ప్రయత్నించి, విఫలమైనారు. చివరకు శ్రీ కర్మార్కర్ కరాచీ విమానాశ్రయం నుంచి ఢిల్లీ విమానాల కంటేని అతిథి గృహంలో వుండిపోవలసి వచ్చింది.

ఈలోగా భారత విమానసంస్థ అధికారులు భారత హైకమీషనర్ అధికారులకు కూడా పర్తూ సంధేశాలు పంపగా కూడా శ్రీ కర్మార్కర్ గారు కరాచీ నగరంలోకి తీసుకురావడానికి అనుమతి కోసం విఫలప్రయత్నం చేశారు. అంతర్జాతీయ శాఖవారు భారత హైకమీషనర్ కు తెలియజేశారు కాని, పౌరవిమానయాన శాఖ కరాచీ ఢిల్లీ మధ్య తిరిగే భారత ప్రయాణీకుల విమానంలో శ్రీ కర్మార్కర్ ఢిల్లీకి బయలుదేరేందుకు కూడా అంతర్జాతీయ వ్యవహారాల శాఖనుంచి ఎలాంటి సమాధానం రాలేదు

రష్యా రాకెట్ల రహస్యాల సేకరణే 'యు-2' లక్ష్యం

వాషింగ్టన్ వర్గాల వెల్లడి

వాషింగ్టన్, మే 16: సోవియట్ అంతరిక్ష కార్యక్రమంలో వినియోగించబడుతున్న బ్రహ్మాండమైన రాకెట్లను గురించిన సమాచారాన్ని గ్రహించటంకోసం కొంతవరకు అమెరికా తన 'యు-2' గూఢచార విమానాన్ని పంపిస్తున్నట్లు ఇప్పుడిక్కడ తెలియవచ్చింది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, మే 16: (శ్రీ కోట్లూరి వీరభద్రయ్య & సన్స్, ఉప్పుకారంట్, హైదరాబాదు.)

1 పప్పుబియ్యం	61/96
2 దీ డుబియ్యం	58 25/61.50
3 అర్కు బియ్యం	62 10/64.50
4 1వ నంబరు బియ్యం	62 50/64.87
5 కొట్టెబియ్యం	55/57.50
6 నెం. 24 బియ్యం	65.00/78
7 ఎస్. టి. బియ్యం	65/68
8 కుసుమబియ్యం	68 25/65
9 టీ. 12 బియ్యం	65 66
10 శిల్పిభోగాలుబియ్యం	64/65
11 తెల్లజొన్నలు	47/51.00
12 చౌకజొన్నలు	41/45.50
13 తట్టజొన్నలు	44/48
14 పసుపు	100/110
15 కందులు	47/57
16 ఎర్రకందులు	45 00/49.00
17 పెసలు	49/58
18 మినుములు	50/54.25
19 బంగాలు	
20 శనగలు	42 50/48.50
21 ఉలవలు	38/38.50
22 వల్లలు	55/15
23 మిర్చి	180/270
24 చింతపండు	90/187
25 ఉల్లిగడ్డ	9.00/12
26 గోధుమలు	72/87
27 ఎర్రగోధుమలు	55/56
28 తుక్కుగోధుమలు	68 25
29 పసుపులు	60/61
30 నువ్వులు	135.00/149
31 ఇలాతిపలలు చిన్నవి	76.50
32 ఇలాతిపలలు పెద్దవి	100/111
33 ఆముదాలు	77.00
34 వి అగిసలు	64.00/65
35 మామిడి 12 కిట్లు	20/20 25
36 పెద్ద కందిపప్పు	75/8
37 చిన్న కందిపప్పు	67/77
38 మినపప్పు	70/80
39 పెసరపప్పు	70/75
40 శనగపప్పు	52/58
41 పిరపకపప్పు	64 00
42 బంతిపప్పు	48 25
43 ఇనియాలు	120/127 50
44 ఇలాతికొయ్య	

బంగారు మార్కెట్

హైదరాబాదు, మే 16: శ్రీ మతుడాక్టరు రాఘవులు గారి దండ్రిగారు అయిన బంగారాయిగారి పుత్రులు, నిదియాలవారి బజారు. హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	182 00
2. ఆభరణములు	182 50
3. వెండి	87 00
4. వెండి 100తులాలు	231 50
5. చిల్లర తులం	2.25

మద్రాసు

మద్రాసు, మే 16.

నవరసు (చిల్లరధర) రు	90-0.0
మైసూరుబంగారం రు	135-4.0
మూసా బంగారం రు.	133-4.0
వెండి దిమ్మెలు రేటి (100 తు)	225-8.0
వెండి చిల్లరధర (తులం)	2-5.0

అ ము డి

500 బాలు తిరువనంతపురం	820
వేగుతిపనగ మూసి (500 బాలుల బాలుకు 1 కి) మద్రాసు గిడ్డంగిలో. చిల్లరగా	
ఎస్ పిల్లరీ 8% సుమ. సుకి ఎ. రేటి	898
వేగుతిపనగ పప్పు (58) బాలుల బాలుకు 1-కి) (ఎంపికలు మరియు మరుంటు)	
పచిపప్పు కొత్తది	199 200
దమ్మర్	180-191
కొబ్బరియూనె (87 బాలుల బాలుకు 1-కి)	
క్వీలన్ యం. యస్.	రూ 41.00
ఎలాకోకు	రూ 40 00
రాజా	రూ 40 00
మిర్చి (వీళ్ల ఒకటికి)	
రామ్నాడు	రు. 8 0-0 8-2-0

కైకిరంలో అగ్నిప్రమాదం

కాకినాడ, మే 16 — ఎలూరు కాకినాడ కైకిరం గ్రామంలో 11 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 20 ఇండ్లు దగ్ధమయ్యాయనీ, కుటుంబరావు పేలు కమంగలిగిపోయిందనీ కైకిరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెన్నారెడ్డి వెంకటకృష్ణారావు తెలియజేస్తున్నారు. (స్వ. వి.)

ఎలక్ట్రో ఐ.సి.యస్. ఆటడా

ముంబాయి మే 16: యం యస్ ఎ ఎలెక్ట్రికల్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ కాంపోనెంట్స్ ఫెడరల్ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆటడా అయింది

ఆట మొత్తం గంటా పదినిమిషాలు నేపు జరిగిందనీ ఎవరూ గోలపెట్టకోకపోయారు. ఈ ఆట తిరిగి అవసరం ఎప్పుడో జరుగుతుంది.

ఏజెంటు కావలెను

కాల్చలు, నీల్కపత్రములు విక్రయించుటకు ఏజెంటు కావలెను. కాంపిల్సు ఉచితంగా పంపెదము. M/s Bharat Knitting Works, Ludhiana

ఆహార, వ్యవసాయశాఖ

(ఆహార డిపార్టుమెంటు)

నెం. 2(5)60-STI (P&D)-A, రీజనల్ డైరెక్టరు (ప్రచార) పదరన్ రీజియన్ మద్రాసు వారు చేసిన సెంట్రల్ సోషలిస్టులు ఆకడి, మద్రాసుహార్బరు గోడౌనులలోని 850 మణుగుల బియ్యమును ఎక్సైజు కోర్టు ఇయిల్ మిల్లు గోడౌను, నెం 2 డి మిలో గోడౌను, మూలి మద్రాసు-7 వద్ద తేది 30 5-60 న ఉదయం 11 గంటలకు వేలంలో అమ్మబడును. మరమత్తు వివరములకు రీజనల్ డైరెక్టరు (ప్రచార) నెం 64 లజ్ బర్సి రోడు, మైలాపూరు, మద్రాసు-4 వారి వద్దనుండి తెలిసికొనగా కొందవచ్చును.

DA. 540 (5)/60.

గవర్నమెంటు పి కేమవల్ ట్రైనింగు సెంటరు, ఏలూరు.

(వ॥ గో॥ జిల్లా)

తి 15-6-1960 సంవత్సరం తేదీన తెరవబడును. 16-35 సంవత్సరముల వయస్సుగలిగిన స్కూలు పైచదువు పాసైన స్త్రీలు ఇందులో చేర్చుకొనబడుదురు.

(1) టెయిలరింగు (2) మరియాండ (3) అల్లికలు (4) కమ్మర్షియల్ ఆర్ట్ (5) కమ్మర్షియల్ బ్యాంకింగు (6) బ్యాంకింగు (7) టెయిలరింగు - డ్రాఫ్టింగులో శిక్షణ యీయబడును

హాస్టలు సౌకర్యములు. పాఠశాలకు వచ్చు విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కొరకు రూ 30/- లు స్టయిపెండు ఇవ్వబడును.

అప్లికేషను ఫారముల కొరకు:

మేనేజరు, గవర్నమెంటు పి కేమవల్ ట్రైనింగు సెంటరు, పోస్టు బిల్లూరు పిల్లింగ్స్, కాయకం, దాకారపేట - ఏలూరు అని వ్రాయవలెను. ఆవి కేమవ సంపుటాలు ఆఖరు తేది 0 కి-1960.

సి హెచ్ జానకిదేవి

అసిస్టెంటు పబ్లిసి

డాక్టరీ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా చూచ్చుని లుం. న్యాయము, బి. ఎల్. బ్యూపతి పొంద (ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కళాశాల ద్వారా మీకు డిగ్రీలు పొందినట్లుగా ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

Indian Homoeopathic College (AM Jullundur City

ఇతిలో అమెరికా బాలిక కొత్త రికార్డు

— లాస్ ఎంజిలిస్ హిల్స్ (కాలిఫోర్నియా) మే 15: 200 మీటర్ల (ఎస్ ఫ్రీస్టైల్ ఈతపోటీలో, ఆన్ కర్నర్ అనే 15 ఏళ్ళ అమెరికా బాలిక తన కన్నటి 2 నిమిషాల 56.4 సెకండ్ల కాలమును 2 నిమిషాల 54.1 సెకండ్లకు తగ్గించింది.

అధినాయకసభ ప్రారంభం

పారిస్, మే 16: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్, బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్, ఫ్రెంచి నాయకుడు జనరల్ డీగాల్ ఇక్కడ నేటి మధ్యాహ్నం తమ చర్చాగోష్ఠిగా సమావేశాన్ని ప్రారంభించారు. ఈ అధినాయకసభ మొదట అనుకున్నదానికంటే ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది. సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ పశ్చాత్తాపంగా కోరినందువల్ల సమావేశం గంటసేపు వాయిదా పడింది.

శ్రీ క్రుశ్చేవ్ ఏ కారణంచేత ఈ వ్యవస్థకు లోనయ్యారో తెలియడంలేదు. దీని అధ్యక్షత మొదలైంది ఇక్కడి రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, ప్రధాని మాక్మిలన్ ఇద్దరూ అమెరికా రాయబారి ఇంకు ఉదారపుకోట ఎలా హాజరుచేస్తున్న సమయంలో శ్రీ క్రుశ్చేవ్ అశ్చర్యకర అంటిండి. రష్యా పై గూఢచారి దర్యాప్తులకు రహస్య విమానాలను పంపుతూడేదని బాధిస్తూ శ్రీ క్రుశ్చేవ్ అమెరికా అధ్యక్షునిపై ఈ విషయమై హామీ పంపాలిచాలని ప్రయత్నిస్తున్నట్లు పశ్చిమ రాజ్య ప్రతినిధివర్గాలద్వారా తెలియవచ్చింది. ఫ్రెంచి అధ్యక్షుడు డీగాల్ మరియు ప్రధాని మాక్మిలన్ కూడా శ్రీ క్రుశ్చేవ్ అమెరికా అధ్యక్షునిపై ఈ విషయమై హామీ పంప